# ప్రేమ నానీలు

వెన్నెల సత్యం



“ ప్రేమ ఒక ఇష్టమే కాదు, ఒక ధ్యానం, నిరంతరం వెంటాడే ఒక గానం.
ఈ గానం ఎప్పటిదో ఎక్కడిదో కాని అదిప్పుడు సత్యం కలంలో “ ప్రేమ నానీలు” గా రూపుదిద్దుకొంది.”

– డాక్టర్ ఎన్. గోపి

పూబంతీ చేమంతీ
ముచ్చట్లు
ఏ ఇంతి జడలోకి
చేరుదామా అని

నీ కురుల్లోకి చేరాక
కనకాంబరానిది
అంబరాన్నంటిన
సంబరమే

నీ చేతిలో గులాబీ
రేకుల్ని రాల్చింది
ఆ పాదాల మీద
పుష్పాభిషేకం

గులాబీ భయం
కోస్తావని కాదు
నీ చేతికి ముళ్ళు
గుచ్చుతాయేమోనని

చెరువు గట్టుపై
ఒంటరిగా కూర్చుంటే
పిల్ల గాలొచ్చి
ఎదగిల్లి పోయింది

ఇద్దరి కళ్ళూ కట్టిన
చూపుల వంతెనపై
ప్రణయం
పరుగులెత్తింది

పంట చేల మీంచి
పైరగాలి మోసుకొస్తోంది
తీయని
నీ గుసగుసల్ని

మనసు నిండా
దిగులు మేఘాలు
అశ్రు వర్షంతో
ఆవిరయ్యాయి

నీ వదనం
మహా సముద్రం
ముంగురులు
ఎగిసే కెరటాలు

నువ్వు రాలేదు
మరి నా ఒంటరితనాన్ని
చంపిందెవరు ?
నీ జ్ఞాపకాలే

అంతవర్షంలోనూ
నువ్వు తడవలే
ఆ ఇంద్రధనుస్సు
గొడుగయ్యింది కదూ

ఆ క్షణమంటే
తీరని అభిమానం
నిన్నూ నన్నూ
'మనం' గా మార్చింది గనక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Prema+Nanilu**

*  *  *